ప్రజాశక్తి
మంగళవారం 5 నవంబర్ 2024 | 8 పేజీలు
ప్రకాశం | బాపట్ల

ఇసుక లోడు చేస్తున్న దృశ్యం

## 'బాబు' చెప్పినా..

# తగ్గేదేలే..!

- జిల్లాలో విజృంభిస్తున్న ఇసుకాసురులు
- ఎకరా రూ.45 లక్షలతో భూముల కొనుగోళ్లు
- అధికారపార్టీ నేతల ఒత్తిడితో మౌనంగా అధికారులు
- రిజిస్టర్లు పెట్టి మరీ టిప్పర్లు, ట్రాక్టర్ల లెక్కలు రాస్తున్న సిబ్బంది

8లో

ఇసుక టిప్పర్ల లెక్కలు రాస్తున్న సిబ్బంది

# సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధి

- వెలిగొండ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ
- ఒంగోలు జాతి ఎద్దుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక
- అధికారులకు ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశం

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఒంగోలు, ప్రకాశం భవనంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా మండలి సమావేశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అధ్యక్షతన సోమవారం జరిగింది. సమావేశంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించి ఎజెండా అంశాలపై సుమారు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రధాన సమస్యలను మంత్రులు, కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగే తొలి జిల్లా సమీక్ష మండలి సమావేశంలో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలపై ప్రశాంత వాతావరణంలో కూలంకుశంగా చర్చించామన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా సమగ్రాభివద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అభివద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో జిల్లాలో పనిచేసిన మంత్రుల పేర్లను ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేరుపేరునా ప్రస్తావించి ప్రకాశం జిల్లా పరిపాలనలో వారి పాత్ర ఎంతో ఉందని గుర్తుచేశారు. ప్రకాశం జిల్లా పూర్తిగా వర్షాధారంపై ఆధారపడిన జిల్లా అని, రైతులందరూ అబివద్ధి చెందాలన్నా, బీడు భూములను వినియోగంలోకి తేవాలన్నా జిల్లాలోని సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నప్పుడే అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో వెలిగొండ, గుండ్లకమ్మ, రామతీర్ధం వంటి ముఖ్యమైన ప్రాజెక్ట్స్ ఉన్నాయని, అందులో వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసుకొంటే ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు, కడప జిల్లాలకు కలిపి మొత్తం 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తయితే నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు, ఉదయగిరి ▶ 3లో

# కన్నీళ్లు తుడిచి..కష్టాలు తీర్చి..

- పేద కుటుంబంలో వెలుగులు నింపిన బాపట్ల కలెక్టర్ వెంకటమురళి
- బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం, ఉద్యోగం
- 15 రోజుల వ్యవధిలోనే అర్జీ పరిష్కారంపై బాధితుల హర్షం

కలెక్టర్ వెంకటమురళికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న సందీప్ కుటుంబం

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

**విద్యుత్ లైన్‌మెన్ సహాయకుడిగా పనిచేస్తున్న కుమారుడు కరెంటు షాక్‌తో మృతిచెందడంతో ఆ కుటుంబంలో చీకట్లు అలుముకున్నాయి. కుమారుడు కోల్పోయిన దు:ఖం ఒక వైపు.. ఆర్థిక భరోసా లేక పేదరికపు అగచాట్లు మరో వైపు ఆ కుటుంబాన్ని పీడించాయి. తమను ఆదుకోవాలని ఎంత మంది అధికారులకు వేడుకున్నా.. నిరాశే ఎదురైంది. మంచి ఉన్నతాధికారిగా గుర్తింపు ఉన్న కలెక్టర్ వెంకటమురళిని కలిస్తే తమ సమస్య పరిష్కారమవుతుందని భావించారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో కలెక్టర్‌కు రెండు వారాల క్రితం అర్జీ అందజేశారు. వారి కష్టాలు విని.. కలెక్టర్ చలించిపోయారు. ఎలాగైనా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని భావించారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. రూ.5 లక్షల ఆర్థిక సాయం, ఒకరికి ఉద్యోగం కల్పించి.. కష్టాల చీకట్లో మగ్గిపోతున్న ఆ కుటుంబంలో వెలుగులు నింపారు. తమ కన్నీళ్లు తుడిచి.. తమ బతుకుల్లో ఆశలు చిగురించేలా చేసిన కలెక్టర్‌కు ఆ కుటుంబం సోమవారం కృతజ్ఞతలు తెలియజేసింది.**

కర్లపాలెం మండలం, పేరలి పంచాయతీ పాతపాలెంకు చెందిన ఎస్సీ సామాజికవర్గానికి చెందిన దోమతోటి విజయమ్మ కుమారుడు సందీప్ విద్యుత్ లైన్‌మెన్‌కి సహాయకుడిగా పనిచేస్తుండగా.. విద్యుత్ షాక్ తగిలి 2022 నవంబర్‌లో మృతిచెందాడు. కుటుంబా నికి ఆధారంగా ఉన్న కుమారుడు మృతి చెందడంతో కుటుంబం అంతా మానసిక వేదనతో పాటు ఆర్థికంగా కూడా కుంగిపోయింది. పూట గడవటం కూడా కష్టమై పోయింది. ప్రభుత్వం నుంచి సాయం కోసం స్పందనలో అనేక అర్జీలు ఇచ్చి విన్నవించుకున్నా.. ఫలితం శూన్యం. ఈ నేపథ్యంలో 15 రోజుల క్రితం కలెక్టర్ జె.వెంకటమురళికి విజయమ్మ తన దీనగాథ చెప్పుకుంటూ అర్జీ అందజేశారు. మానవతా దక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విద్యుత్ శాఖలోని అధికారులతో మాట్లాడాలని ఆర్థిక సాయం అందించాలని కోరారు. 15 రోజుల వ్యవధిలోనే విజయమ్మ కుటుంబానికి రూ.5 లక్షల నగదు ఆర్థిక సాయం అందించి.. ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించారు. బతుకు భారంగా, దినదిన గండంగా గడుస్తున్న వారి కుటుంబానికి కొండంత అండగా కలెక్టర్ వెంకట మురళి నిలిచారు. దీంతో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వెంకట మురళికి కృతజ్ఞతగా చిరుకానుక అందజేశారు. మానవత్వంతో కలెక్టర్ చూపిన చొరవ పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

మాట్లాడుతున్న చుండూరి రంగారావు

## నియంతృత్వ పోకడలను ప్రతిఘటిద్దాం

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు

8లో

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి దామోదర్

## గంజాయి, చోరీ కేసుల్లో నిందితులు అరెస్టు

ఎస్‌పి దామోదర్ వెల్లడి

3లో

# కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రారంభం

**ప్రజాశక్తి-మార్కాపురం**

మార్కాపురం పట్టణంలో 'కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్' నూతన బ్రాంచి ప్రారంభమైంది. ఈ బ్యాంకును మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ప్రాంతంలో రుణాలు వడ్డీ తక్కువతో ఇవ్వాలన్నారు. ఇతర బ్యాంకుల కంటే మెరుగైన సేవలను ఖాతాదారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి, బ్యాంక్ ఛైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, వైసిపి నాయకుడు పిఎల్‌పి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**బ్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు కందుల, ఉగ్ర**

# బెల్ట్ దుకాణాలపై పోలీసుల దాడులు

**ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్**

గిద్దలూరు మండలం పొదలకుంటపల్లి గ్రామం లో సోమవారం బెల్టు షాపు నిర్వహిస్తూ మద్యం అమ్ముతున్న చెరెడ్డి రమణారెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 37 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**బేస్తవారిపేట:** బేస్తవారిపేట మండలంలోని కాజీపురం గ్రామంలో బెల్ట్ షాపుపై ఎస్ఐ రవీంద్రారెడ్డి సోమవారం సాయంత్రం దాడి చేశారు. అక్రమంగా విక్రయిస్తున్న 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపు లోకి తీసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

**దర్శి:** కురిచేడు మండలంలోని పడమర గంగ వరంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న అంకసాని నాగరాజు అనే వ్యక్తి వద్ద నుండి 9 కేరళ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సత్యనారాయణరావు తెలిపారు. నాగరాజును అదుపులో తీసుకున్నట్లు తెలిపారు.

---

## ఫార్మసీ రెన్యూవల్ పాస్‌బుక్ పోయినది

బాపట్లజిల్లా యద్దనపూడి మండలం యద్దనపూడి గ్రామ నివాసి పెంద్యాల చంద్రశేఖర్ తండ్రి పున్నయ్యకు చెందిన ఫార్మసి రెన్యూవల్ పాస్ బుక్ పోయినది. ఫార్మసీ రెన్యూవల్ పాస్‌బుక్ నంబరు **023843/A2** ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేట నుండి యద్దనపూడి వస్తుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయ వలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
**పెంద్యాల చంద్రశేఖర్,**
తండ్రి పున్నయ్య
ఫార్మసీ అధికారి
యద్దనపూడి (పోస్టు & మండలం)
బాపట్ల (జిల్లా)
**Cell : 9885406974.**

## లింక్ డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం, నాగిరెడ్డిపాలెం గ్రామ నివాసి కంటు నరసింహారావు తండ్రి రాములుకు చెందిన లింక్ డాక్యుమెంట్ పోయినది. నాకు సంబంధించినది గుండవరపు శ్రీనివాసరావు గారి పేరు మీద గల 11305/2011 నెంబర్ గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు జెరాక్స్ కోసం తీసుకెళ్తుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
కంటు నరసింహారావు
తండ్రి రాములు,
నాగిరెడ్డిపాలెం గ్రామం,
పొన్నలూరు (మం), ప్రకాశం జిల్లా,
సెల్ నెంబర్: **98663 75868.**

## KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : Opp.చుండూరు పెట్రోల్ బంక్, అద్దంకి బస్టాండ్, ఒంగోలు.
- బంగ్లారోడ్డు, భాష్యం స్కూల్ దగ్గర, అద్దంకి-523201
- #6/97&98, వార్డు నెం.6, ఎన్టీఆర్ విగ్రహం, నాయుడు వీధి, దోర్నాల బస్టాప్ వద్ద, మార్కాపురం. ఫోన్ : 9492934845
- D.no:2-14-26, Near Chatrapati Sivaji Statue, Devi Theater Road, Kavali -524201, PH No: 9573111796
-S. V. Gopal Reddy complex , YSR Road, Kanigiri – 523230.

### బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 816.65 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు D.No:37-1-175(2), Opp: CHUNDURI PETROL BUNK, Aadanki Bus Stand, Ongole, AP-523001 నందు వేలం వేయ బడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్

KANAKADURGA FINANCE LIMITED
D.No:37-1-175(2), Opp: CHUNDURI PETROL BUNK, Aadanki Bus Stand, Ongole , AP- 523001 CONTACT PERSON, AREA MANAGER, SIVA PRASAD-87124 44616

## IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE JR. DIVISION, NARASARAOPET
## E.P. 19/2024 in O.S. 356/2021

బిట్వీన్ :
చుండూరు సురేష్‌బాబు .... DHR/ Plaintiff
వర్సెస్
ఉప్పుటూరి సునీల్‌బాబు .... JDr / Defendant

**నోటీసు**

ఇందలి JDR / ప్రతివాది అయిన మీరు మీ ఆస్తికి సంబంధించిన కాగితములను DHR/ వాది వద్ద తనఖాగాపెట్టి రూ.5,00,000 అప్పుగా తీసుకొనినారు. సదరు తనఖా అప్పు వసూలు నిమిత్తం వాది మీపై పై కోర్టునందు దావా వేసి డిక్రీ పొందివున్నారు. సదరు డిక్రీపై అమలు నిమిత్తం పై ఇ.పి. 19/2024 దాఖలు చేసివున్నారు. సదరు ఇ.పి.లో విషయములను గురించి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా వున్నందున శ్రీ కోర్టువారు జెడిఆర్ అయిన మీకు నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా ది. 21-11-2024కు నోటీసు ఆర్డరు వేసివున్నారు. కావున ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు ది. 21-11-2024న మీరు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయ వలసినది. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై కేసు తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

**వాయిదాతేది : 21-11-2024**
ఇట్లు
పి.రాజశేఖర్,
అడ్వకేట్, నరసరావుపేట.

---

यूनियन बैंक ऑफ इंडिया — भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

### అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

**ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1. శ్రీ కాకా రవీంద్ర ప్రసాద్,** (ఋణగ్రహీత), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 37-1-388 (22), నెల్లూరు బస్టాండ్ దగ్గర, దారావారితోట, ఒంగోలు, ప్రకాశం జిల్లా. **2. శ్రీమతి కాకా నాగ సారిక (కో-ఆబ్లిగెంట్),** భర్త : శ్రీ కాకా రవీంద్ర ప్రసాద్; డి.నెం. 37-1-388 (22), నెల్లూరు బస్టాండ్ దగ్గర, దారావారితోట, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

**విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ కాకా రవీంద్ర ప్రసాద్ గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 24-11-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-06-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

#### షెడ్యూల్ ఆస్తి

**తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి : ఆస్తి 1 :** శ్రీ కాకా రవీంద్ర ప్రసాద్, తండ్రి : వెంకటేశ్వరరావు గారి పేరిట ప్రకాశం జిల్లా, పొదిలి సబ్ రిజిస్ట్రార్, పొదిలి మండలం, పొదిలి గ్రామ పంచాయితీ, పొదిలి గ్రామం, ఎస్.సి. నెం. 4122301008998, సమీప డోర్ నెం. 2-51, నేతపాలెం, ఎస్.నెం. 247/6 వద్ద 200 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు 1340 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు : ఉత్తరం :** పంచాయితీ రోడ్డు - 60 అ॥, **తూర్పు :** కొట్టు మీరి, ఇతర సంబంధమైన మిగిలిన స్థలము - 30 అ॥, **దక్షిణం :** యెద్దు వెంకటేశ్వర్లు భార్య యెద్దు అంజమ్మ గారి ఇల్లు - 60 అ॥, **పడమర :** రాస్తా - 30 అ॥. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2660/2017, తేది : 25-04-2017, కోఆర్డినేట్స్ : 15.605471, 79.616590.

**తేది : 21-10-2024** — **అధీకృత అధికారి**
**ప్రదేశం : విజయవాడ** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

---

यूनियन बैंक ऑफ इंडिया — भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

### అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

**ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1.** మెస్సర్స్ విజయ్ ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొ॥ **శ్రీ తళ్ళూరి విజయ కుమార్,** డి.నెం. 54-1-30, క్లోపేట, 5వ లైన్, చిన్నయ్య వీధి, ఒంగోలు - 523001. **1. శ్రీ తళ్ళూరి దిలీప్ (కో-ఆబ్లిగెంట్),** తండ్రి : పోలయ్య, డి.నెం. 54-1-30, క్లోపేట, 5వ లైన్, చిన్నయ్య వీధి, ఒంగోలు - 523001. **2. శ్రీమతి తళ్ళూరి మేరి (తనఖాదారు),** డి.నెం. 54-1-30, క్లోపేట, 5వ లైన్, చిన్నయ్య వీధి, ఒంగోలు - 523001.

**విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి తళ్ళూరి మేరి గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 03-07-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 02-02-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 03-07-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

#### షెడ్యూల్ ఆస్తి

**తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి : ఐటమ్ నెం. 1 :** శ్రీమతి తళ్ళూరి మేరి గారి పేరిట ప్రకాశం జిల్లా, ఒంగోలు, క్లోపేట, మున్సిపల్ కార్పోరేషన్, 6వ వార్డు, 5వ లైన్, టి.ఎస్. నెం. 461, డి.నెం. 53-1-30/1 వద్ద 145.8/9 చ॥గ॥లు లేదా 1316 చ॥అ॥ల విస్తీర్ణంలోని భూమి అందలి గల ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు : ఉత్తరం : గంగవరపు శామ్యూల్ గారికి చెందిన ఆస్తి - 62.6 అ॥, తూర్పు : 30 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు - 19.9 అ॥, దక్షిణం : గంగవరపు ఇలైజర్ ఆస్తి - 62.6 అ॥, పడమర : తళ్ళూరి దాస్ అలియాస్ బాబు గారి ఆస్తి - 22.2 అ॥.

**ఐటమ్ నెం. 2 :** శ్రీమతి తళ్ళూరి మేరి గారి పేరిట ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్, క్లోపేట, 6వ వార్డు, 5వ లైన్, టి.ఎస్. నెం. 461, ప్లాట్ నెం. 8, డి.నెం. 53-1-30/1 వద్ద 11.7/9 చ॥గ॥లు లేదా 106 చ॥అ॥ల విస్తీర్ణంలోని భూమి అందలి గల ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు : ఉత్తరం : గంగవరపు పుల్లయ్య గారి ఇల్లు - 27.1 అ॥, తూర్పు : గంగవరపు పుల్లయ్య గారి ఇల్లు - 07 అ॥, దక్షిణం : తళ్ళూరి మేరిగారి ఇల్లు (పైన తెలిపిన ఐటమ్ నెం. 1 - 26 అ॥), పడమర : తళ్ళూరి దాస్ అలియాస్ బాబు గారి ఇల్లు - 0.1 అ॥. (ఐటమ్ నెం. 1 & ఐటమ్ నెం. 2 ఉమ్మడి భూమి 157.8/9 చ॥గ॥ లేదా 1421 చ॥అ॥లు) (రెక్టిఫికేషన్ & సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 10317/2015, తేది : 19-12-2015 & 4872/2015, తేది : 19-05-2015, ఎస్ఆర్ఓ ఒంగోలు & యంఓడి 8418/2017, తేది : 22-11-2017 & 8876/2017, తేది : 06-12-2017) కోఆర్డినేట్స్ : 15.502019, 80.056072

**తేది : 16-10-2024** — **అధీకృత అధికారి**
**ప్రదేశం : విజయవాడ** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

---

यूनियन बैंक ऑफ इंडिया — भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

### అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

**ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1. శ్రీ కంచర్ల గోపి కృష్ణ,** (ఋణగ్రహీత), తండ్రి : కె. నారాయణ, హెచ్.నెం. 2-4-60/2, రెవెన్యూ కాలనీ, మహాదేవపురం, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా - 523105. **2. శ్రీ టి. కొండయ్య (హామీదారు),** తండ్రి : రాఘవులు, మోపాడు గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా - 523105.

**విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ కంచర్ల గోపి కృష్ణ గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 26-05-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 20-10-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 26-05-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

#### షెడ్యూల్ ఆస్తి

**తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి : ఆస్తి నెం. 1 :** శ్రీ కంచర్ల గోపి కృష్ణ, తండ్రి : కె. నారాయణ గారి పేరిట ప్రకాశం జిల్లా - 523105, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, సర్వే నెం. 282/2ఎ2, 282/2ఎ3, 282/2ఎ4, 282/2ఎ5 మరియు 282/2ఎ6, ప్లాట్ నెం. 182 (ఉత్తరం వైపునగల ప్లాట్) వద్ద 478.43 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఓపెన్ స్థలము. **హద్దులు : 1వ ఐటమ్ : విస్తీర్ణం : 337.77 చ॥గ॥లు : ఉత్తరం :** మేకల కొండయ్య & ఇతరులకు చెందిన భూమి - 67 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 182 దక్షిణం వైపుగల పార్ట్ కి చెందిన స్థలము - 61 అ॥, **తూర్పు :** 1వ ప్లాట్‌కి చెందిన స్థలము, 2వ ప్లాట్ - 47.6 అ॥, **పడమర :** పేర్నమెట్ట చెంచయ్య గారి భూమి - 47.6 అ॥. **2వ ఐటమ్ : విస్తీర్ణం : 140.66 చ॥గ॥లు : ఉత్తరం :** మేకల కొండయ్య & ఇతరులకు చెందిన భూమి - 56.3 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 1 కి చెందిన స్థలము - 56.3 అ॥, **తూర్పు :** 24 అ॥ పాసేజ్ - 23 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 182 స్థలము - 22 అ॥, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3073/2017, తేది : 18-07-2017. కోఆర్డినేట్స్ : 15.235536, 79.888499

**ఆస్తి నెం. 2 :** శ్రీ కంచర్ల గోపి కృష్ణ, తండ్రి : కె. నారాయణ గారి పేరిట ప్రకాశం జిల్లా - 523105, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, సర్వే నెం. 282/2ఎ2, 282/2ఎ3, 282/2ఎ4, 282/2ఎ5 మరియు 282/2ఎ6, ప్లాట్ నెం. 181 వద్ద 446.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఓపెన్ స్థలము. **హద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం. 182 స్థలము - 48 అ॥, **దక్షిణం :** 30 అ॥ పాసేజ్ - 32 అ॥, **తూర్పు :** 4వ ప్లాట్ స్థలము మరియు 5వ ప్లాట్ మరియు 6వ ప్లాట్ స్థలము - 100.6 అ॥, **పడమర :** పేర్నమెట్ట చెంచయ్య గారి భూమి - 100.6 అ॥. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3117/2017, తేది : 20-07-2017. కోఆర్డినేట్స్ : 15.234861, 79.888338.

**ఆస్తి నెం. 3 :** శ్రీ కంచర్ల గోపి కృష్ణ, తండ్రి : కె. నారాయణ గారి పేరిట ప్రకాశం జిల్లా - 523105, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, సర్వే నెం. 282/2ఎ2, 282/2ఎ3, 282/2ఎ4, 282/2ఎ5 మరియు 282/2ఎ6, ప్లాట్ నెం. 182 (దక్షిణం వైపు) వద్ద 454.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఓపెన్ స్థలము. **హద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం. 182 ఉత్తరం వైపు పార్ట్ స్థలము - 61 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 181 స్థలము - 48 అ॥, **తూర్పు :** 2వ ప్లాట్ మరియు 3వ ప్లాట్ స్థలము - 75 అ॥, **పడమర :** పేర్నమిట్ట చెంచయ్య గారి భూమి - 75 అ॥. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3089/2017, తేది : 19-07-2017. కోఆర్డినేట్స్ : 15.235282, 79.888453.

**తేది : 21-10-2024** — **అధీకృత అధికారి**
**ప్రదేశం : విజయవాడ** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రజాశక్తి 3
మంగళవారం 5 నవంబర్ 2024

# సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందుతుందని మంత్రి వివరించారు. నేడు ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులు అంతరించే పరిస్థితి ఏర్పడిందని, ప్రసిద్ధి చెందిన ఒంగోలు జాతి ఆవులను, ఎద్దులను వద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలోని చదలవాడ పశు క్షేత్రాన్ని పూర్తి స్థాయిలో సమగ్రంగా అభివద్ధి చేసి.. ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులను వృద్ధి చేసుకొనేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి మండలంలో 50 గోకులాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, అందుకనుగుణంగా గోకులం నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆవు నెయ్యి ప్రాధ్యానత ఎంతో ఉందని, ఏ ఆలయంలోనైనా ఈ నెయ్యితో కార్యకలాపాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పశు సంపద పెంచడంలో భాగంగా గేదెలతో పాటు ఆవులను కూడా వద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా ఆవు సంపదను వద్ధి చేసేందుకు డ్వాక్రా మహిళలు, రైతులకు ఎక్కువ శాతం సబ్సిడీతో యూనిట్స్ మంజురుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో మత్స్యకారుల ప్రయోజనాలు దెబ్బతినకుండా తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి ప్రకాశం జిల్లా ప్రాంతానికి తమిళనాడుకు చెందిన హై స్పీడ్ మరబోట్లు రాకుండా చర్చించడంతో పాటు సమగ్రమైన నివేదిక తయారుచేయాలని అధికారులను ఆదేశించారు.

**ఈనాం భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు**

ప్రకాశం జిల్లాలో 890 దేవాలయాలు, 111 ధార్మిక సంస్థలు ఉన్నాయని, వీటన్నింటికి కమిటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. జిల్లాలో సర్వీసు ఈనాం భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖకు సంబంధించి లీజు ద్వారా జిల్లాకు 2023-24 సంవత్సరంలో 8.58 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ప్రకాశం జిల్లాను అన్నిరంగాల్లో అభివద్ధి పథంలో ముందు నిలిపేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రణాళికాబద్ధంగా వెలిగొండ నిర్మాణం**

జిల్లా జీవనాడి వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేలా ప్రణాళికాబద్దంగా ముందుకెళుతున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వృయోవృద్ధులు, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. గత నెలలో ఇరిగేషన్ శాఖ మంత్రి స్వయంగా వచ్చి వెలిగొండ ప్రాజెక్టు పరిస్థితిని చూడటం జరిగిందన్నారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులన్నీ రానున్న రెండు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తి చేసేలా కషి చేస్తామని మంత్రి తెలిపారు.

**15 శాతం వృద్ధితో ప్రణాళికలు**

స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్రణాళికను రూపొందించామని, ప్రస్తుతం ఉన్న జిడిపి రేటు 50,350 కోట్లను రానున్న 5 సంవత్సరాల కాలంలో 15 శాతం వద్ధితో ప్రణాళికను రూపొందించినట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. స్థల విస్తీర్ణంలో ప్రకాశం రాష్ట్రంలో అతిపెద్ద జిల్లా అని, జిల్లాలో గుండ్లకమ్మ, మూసీ, పాలేరు నదులు ప్రవహిస్తున్నాయన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులలో గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. జిల్లాలో చేపట్టిన అనేక ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో చేపట్టిన ప్రధాన ప్రాజెక్ట్ వెలిగొండను త్వరగా పూర్తి చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్వీకారం కార్యక్రమంలో జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గహాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఉపాధి హామీ చట్టంలో మెటీరియల్ కంపోనేంట్‌లో రూ.120 కోట్లు మంజురు చేశామన్నారు. ఎస్సి, ఎస్టి కాలనీల్లో సిసి రోడ్లు, సైడు కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రీసర్వేలో ఏర్పడిన సమస్యలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చే అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల పథకం అమలు ఛైర్మన్ లంకా దినకర్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు, సంతనూతలపాడు, మార్కాపురం, దర్శి, కనిగిరి గిద్దలూరు, యర్రగొండపాలెం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బిఎన్ విజయ్‌కుమార్, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, జిల్లా ఎస్పి ఏఆర్.దామోదర్, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బైకులు ఢీకొని.. మంటలు చెలరేగి..

**- ఇద్దరు యువకులు మృతి**

**- మరో యువకుడికి తీవ్ర గాయాలు**

మృతి చెందిన చిన్న నాగయ్య

**ప్రజాశక్తి-త్రిపురాంతకం**

బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో మంటలు చెలరేలగాయి. మంటల్లో చిక్కుకొని ఇద్దరు యువకుడు మృతిచెందారు. మరో యువకుడి తీవ్ర గాయాలయ్యాయి. ఓ బైకు దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామం వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పెద్దారవీడు మండలం ప్రగళ్లపాడు గ్రామానికి చెందిన వెన్నం చిన్న నాగయ్య (42) అక్కడిక్కడే మృతి చెందాడు. త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అరబోలు రాజు(22) వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. అదే గ్రామానికి సునీల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చిన్న నాగయ్య త్రిపురాంతకం నుంచి బైకుపై తమ స్వగ్రామం ప్రగళ్లపాడు వెళు తున్నాడు. రాజు, సునీల్ వెల్లంపల్లి నుంచి గొల్లపల్లె వస్తున్నారు. ఈ క్రమంలో ఘటనా స్థలం వద్ద బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఓ బైకుకు సంబంధించిన పెట్రోల్ ట్యాంకు పగలడంతో మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకొని చిన్ననాగయ్య అక్కడే మృతిచెందాడు. రాజు,సునీల్‌కు తీవ్ర గాయాలయ్యాయి.తీవ్రంగా గాయపడిన రాజును గుంటూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు.ఓ బైకు దగ్ధమైంది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న శివ బసవరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

# చోరీ కేసుల్లో నిందితులు అరెస్టు

**- రూ.23,18,900 సొత్తు స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన ఎస్పి దామోదర్**

**ప్రజాశక్తి-పొదిలి**

గంజాయి, చోరీలకు పాల్పడుతున్న ఓ ముఠాను అరెస్టు చేసి వారి వద్ద రూ.23,18,900 సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి ఎఆర్. దామోదర్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పి వివరాల వెల్లడించారు. ఒడిస్సా రాష్ట్రం, నూపాడ జిల్లా, ధోబిపడ మండలం జాంక్‌కు చెందిన మహేది హుస్సేన్, ప్రకాశం జిల్లా ఒంగోలు విజయనగర్‌కాలనీ చెందిన షేక్ కపారావు, తాళ్లూరు మండలం రామభద్రాపురం గ్రామానికి చెందిన వడిశన వేణుగోపాల్ రెడ్డి, చీమకుర్తిలోని వైఎస్. కాలనీకి చెందిన షేక్ తరుణ్, యర్రగొండపాలెం మండలం ఎస్‌టి కాలనీకి చెందిన ఆవుల బ్రహ్మయ్య ముఠాగా ఏర్పడి గంజాయి, చోరీలకు పాల్ప డుతున్నట్లు ఎస్పి తెలిపారు. ఈ ముఠా కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం పొదిలిలోని బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం సమీపంలో దర్శి డిఎస్‌పి బి.లక్ష్మీ నారాయణ సారధ్యంలో స్థానిక సిఐ టివెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ వేమన తమ సిబ్బందితో కలిసి ఈ ముఠాను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 1,350 కిలోల గంజాయి. 303 గ్రాముల బంగారము, బైకు, రూ.6700 నగదు కలిపి మొత్తం రూ.23,18,900 సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంతో ప్రతిభ చూపిన దర్శి డిఎస్‌పి బి.లక్ష్మి నారాయణ, పొదిలి సిఐ టి. వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి.వేమన, హెడ్‌కానిస్టేబుళ్లు కె.పూర్ణచంద్ర రావు, షాకీర్, ఎస్.శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది గౌతమ్ కుమార్, కోటేశ్వరరావు, వీరాజు, బాల మురళిని ఎస్పి దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రాలు అందజేశారు. రివార్డ్సును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐ, ఎస్ఐ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

**ప్రజాశక్తి-మద్దిపాడు**

భార్య చనిపోవడంతో మనస్తాపానికి గురైన కానిస్టేబుల్ ఎలుకల మందు తిని సోమవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అందిన వివరాల ప్రకారం... మద్దిపాడు పోలీసుస్టేషన్‌లో వై.వెంకటేశ్వరరెడ్డి కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల ఆయన భార్య మృతిచెందింది. దీంతో ఆయన మనస్తాపం చెందాడు. ఈ క్రమంలో విధులు నిర్వహించేందుకు మద్దిపాడు బయలు దేరాడు. మళ్లీ తిరిగి ఒంగోలులోని తన ఇంటికి వెళ్లాడు. అనంతరం ఎలుకల మందు తిన్నాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కు తరలించారు.

# సైడు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-టంగుటూరు**

టంగుటూరులోని అంబేద్కర్ నగరలో సైడుకాలువల మరమ్మతుల పనులకు మాజీ ఎంపిపి చందలవాడ చంద్రశేఖర్ సోమవారం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్‌నగర్ లోని కాలువల పరిస్థితి అధ్వాన్వంగా తయారైంది. దీంతో మురుగునీరు ముందుకు కదలడం లేదు. అందులో భాగంగా రూ.80 లక్షల ఉపాధి హామీ నిధులలో టంగుటూరు పంచాయతీ పరిధిలోని పలు వీధుల్లో సైడు కాలువలకు మరమ్మతు పనులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు, రాష్ట్ర రైతు కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సర్పంచి మద్దిరాల మమత, మాజీ ఎంపిటిసి మక్కెన కోటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో మాజీ ఎంపిపి చంద్రశేఖర్

# విద్యార్థి అదృశ్యం

**ప్రజాశక్తి-టంగుటూరు**

ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటనపై జరుగుమల్లి పోలీసు స్టేషన్‌లో సోమ వారం కేసు నమోదైంది. అందిన వివరాల ప్రకారం. జరుగుమల్లి మండలం చిరికూరపాడుకు చెందిన మెగిలి కార్తీక్ అనే విద్యార్థి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్నాడు. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం నుంచి కనిపించడం లేదు. బంధువులు కార్తీక్ ఆచూకీ కోసం గాలించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో విద్యార్థి తల్లి అంకమ్మ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. విద్యార్థి మానసిక పరిస్థితి బాగులేక పోవడంతో ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. బాలుడి తల్లి అంకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జరుగుమల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా..

**- ఓ విద్యార్థి మృతి**

**- మరో ఇద్దరికి గాయాలు**

**ప్రజాశక్తి-దొనకొండ**

మృతిచెందిన గురు ప్రసాద్

ఆటో బోల్తా కొట్టిన ఘటనలో ఓ విద్యార్థి మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానిక కెజిబివి పాఠశాల సమీపంలోని రోడ్డు మలుపు వద్ద సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. దొనకొండలోని బ్రహ్మారావుపేటకు చెందిన బత్తుల నారాయణ ఆయన కుమారులు నాగేశ్వరరావు, గురుప్రసాద్ స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో భోజనం చేశారు. భోజనం అనంతరం గురుప్రసాద్, నాగేశ్వరరావు మరో నలుగురు కలిసి ఆటోలో బయలు దేరాడు. జెజిబివి పాఠశాల వద్ద ఉన్న రోడ్డు మలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాకొట్టింది. దీంతో బత్తుల గురుప్రసాద్(15)కు తీవ్ర గాయాల య్యాయి. పులిమి సాయిరాం. పి. గురవయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన గురుప్రసాద్‌ను వినుకొండ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడు గురుప్రసాద్ దొనకొండ జడ్‌పి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. గురుప్రసాద్ మృతదేహాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు సందర్శించి నివాళులర్పించారు.

# ప్రముఖ రంగస్థల నటుడు బండారు రామారావుకు నివాళి

**ప్రజాశక్తి-కొండపి**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రముఖ రంగ స్థలనటుడు సత్యహరిశ్చంద్ర పాత్రదారి బండారు రామారావు 47వ వర్ధంతి నిర్వ హించారు. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల అధ్యాపకుడు బండారు ఆనందరావు మాట్లాడుతూ బండారు రామారావు నటనకు ప్రాధ్యానత ఇచ్చి, సత్య హరిశ్చంద్ర పాతక్రు ప్రాణం పోసి ఎంతో మంది కళాకారులకు ఆదర్శనంగా నిలిచినట్లు తెలిపారు. బండారు రామారావు టీచర్ వృత్తినే వదులుకొని ప్రజలు చేత జేజేలు పలికించుకొని కవులు చేత శభాస్ అనిపించుక్ను ఏకైక నటుడు అని తెలిపారు. బండారు రామారావు పేరుతో అద్దంకి ఆణిముత్యాలు బండారు బ్రదర్స్ అనే పుస్తకావిష్కరణ జరగాల్సి ఉందన్నారు. రామారావు కుమార్తె పద్మావతి చనిపోవడంతో పుస్తక ఆవిష్కరణ నిలిచిపోయినట్లు తెలిపారు. త్వరలో పుస్తక ఆవిష్కరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# కార్మికులు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి

## ఐఎల్‌టిడి ఫెడరేషన్ చీరాల బ్రాంచ్ 17వ మహా సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి

**ప్రజాశక్తి - చీరాల**

సమస్యలను ఎదుర్కొనేందుకు కార్మికులం దరూ ఐక్యతతో ఉంటూ హక్కులు సాధించు కోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు. స్థానిక ఐఎల్‌టిడి ఫెడరేషన్ చీరాల బ్రాంచ్ 17వ మహా సభ సోమవారం బోయిన పోతురాజు, సుబ్బారెడ్డి, వి సుబ్బారావు అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మహాసభల ప్రారంభ సూచికంగా సిఐటియు జెండాను అధ్యక్షుడు బి పోతురాజు ఆవిష్కరిం చారు. మహాసభకు ముందుగా ఫెడరేషన్ అధ్యక్షుడు కామ్రేడ్ వి వెంకట్రావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ కార్మికులు ఐక్యత సాధించాలని అన్నారు. యాజమాన్యాలకు ఏ ప్రభుత్వాలైన అండగా నిల బడుతున్నాయని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చి హక్కులు కోల్పోయే విధంగా పరిస్థితి వచ్చిందని అన్నారు. సిఐటియు కార్మిక హక్కులు కాపా డుతూనే సమాజ మార్పు కోసం కృషి చేస్తుందని అన్నారు. ఐఎల్‌టిడి కార్మికులు ఐక్యంగా హక్కులు సాధించు కోవాలని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్, చీరాల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు, ఫెడరేషన్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు బోయిన పోతురాజు, జె సుధీర్, నక్కల సాంబశివరావు, ఎస్‌కె కాలేషా, సిహెచ్ శివరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

# సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

ప్రజల సమస్యలు పరిష్కరించడంపై అధికారులు అధిక ప్రాధాన్యత చూపాలని కలెక్టర్ జె వెంకట మురళి కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టరేట్లో సోమవారం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపుగా కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగిలినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పిజిఆర్‌ఎస్‌లో రెవిన్యూ, డిఆర్‌డిఎ, పోలీసు, మార్కెటింగ్, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై మొత్తం 140 అర్జీలు నమోదయ్యాయి. ఆయా శాఖల సంబంధిత అర్జీలను అధికారులకు అందజేశారు. అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని చెప్పారు. అర్జీలు పునరావృతం కాకుండా పూర్తిగా విచారించి పరిష్కారం చేయాలని చెప్పారు. పిజిఆర్‌ఎస్‌పై అధికారుల్లో నిర్లిప్తత లేకుండా చిత్తశుద్ధితో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అధికారుల పనితీరు ఆధారంగానే ప్రజలనుంచి సంతృప్తి స్థాయి పెరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్‌ఒ సిహెచ్ సత్తిబాబు, ఆర్డీఓ గ్లోరియా పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ జె వెంకట మురళి

# మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

వెలుగు విఒఎల మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్‌కు సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, విఒఎల సంఘం నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. మజుందార్ మాట్లాడుతూ విఒఎల వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. విఒఎలపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వస్తే కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేస్తామని విఒఎల పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేసిన ఆందోళనలో చంద్రబాబు, లోకేష్, వర్ల రామయ్య విఒఎల పోరాట శిబిరాల వద్దకు వచ్చి హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కొంత మందిని అక్రమంగా తొలగించిన నేపథ్యంలో హైకోర్టు వారిని విధుల్లోకి తీసుకోవలని ఆదేశించినప్పటికీ కోర్టు ఆదేశాలను పక్కనపెట్టి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని విఒఏలు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కాపీని జాయింట్ కలెక్టర్‌కు అందించినట్లు తెలిపారు. దీనిపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని పిడిని ఆదేశించారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె శరత్, విఒఎ నాయకులు పార్వతి, హేమ పాల్గొన్నారు.

జెసికి వినతిపత్రం అందిస్తున్న విఒఎల సంఘం నాయకులు

# ఎమ్మెల్సీ ఓట్ల చేర్పులో సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి - రేపల్లె**

కృష్ణా, గుంటూరు జిల్లాల శాసన మండలి ఎన్నికల ఓట్లు చేర్పుల్లో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ ఆర్డీఒకు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఆన్లైన్లో దరఖాస్తు చేస్తున్నవారిని పట్టణంలో బిఎల్‌ఒలు సచివాలయాలకు రావాలని బలవంతంగా పిలుస్తున్నారని అన్నారు. సంబంధం లేని 10వ తరగతి, ఇంటర్ డాక్యుమెంట్స్ కూడా గెజిటెడ్ సంతకాలు చేయించుకురావాలని కోరడం ఏమిటని ప్రశ్నించారు. తహశీల్దారు ఆఫీసులో ఆఫ్లైన్ అప్లికేషన్స్ ఫారం18 పూర్తిచేసుకుని తీసుకొస్తున్నవారిని మీరే ఆన్లైన్ చేసి తీసుకురండి అంటూ తిప్పి పంపిస్తున్నారని తెలిపారు. కొత్తపాలెం వంటి చోట్ల మండల స్థాయి, కాలేజీ అధ్యాపకులు గెజిటెడ్ సంతకాలు మాత్రమే చెల్లుతాయంటూ ఇతర గజిటెడ్ అధికారులు చేసిన వాటిని తీసుకోవటం లేదని తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో ఇంకా రెండు రోజులు మాత్రమే దరఖాస్తు గడువు ఉందని తెలిపారు. ఆఫ్‌లైన్ అర్జీదారులు తీసుకువచ్చే ఫామ్ 18 అప్లికేషన్స్ ఖచ్చితంగా తీసుకుని దరఖాస్తు రసీదు ఇచ్చె విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు, విద్యార్థి, డివైఎఫ్ఐ కె ఆశీర్వాదం, ఎల్ గోపి, కె గోపి పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు అధ్యక్షులు మణిలాల్

# బీసీ కాలనీకి రహదారి పనులు ప్రారంభం

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

భట్టిప్రోలు పంచాయితీలోని 9వ వార్డులో బస్టాండ్ వంతెన దగ్గర నుండి పుట్ట వరకు జంగిల్ తొలగించి నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వ పాలనలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చొరవతో భట్టిప్రోలు బస్టాండ్ వంతెన నుండి వెల్లటూరు చానల్ కాలువ కట్టపై సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుకనున్న బీసీ కాలనీ నుండి బస్టాండుకు రావడానికి దగ్గర మార్గంగా ఉంటుంది. రోడ్డు నిర్మాణ పనులను బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు దగ్గరుండి పర్యవేక్షించారు.

పనులు పరిశీలిస్తున్న బట్టు మల్లికార్జునరావు

అక్కయ్యచౌదరి అంతిమ యాత్రలో టిడిపి శ్రేణులు

## అక్కయ్య చౌదరి అంతిమయాత్ర

**ప్రజాశక్తి - కారంచేడు**

తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ ఎంపిపి, ఎఎంసి మాజీ ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి అంతిమ యాత్ర అశ్రునయనాల మధ్య సోమవారం నిర్వహించారు. కారంచేడు గ్రామంలోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. తొలుత తెలుగుదేశం నాయకులు, బంధువులు ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం నేతగా, మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ప్రజలకు, రైతులకు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు అక్కయ్య చౌదరి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అక్కయ్య చౌదరి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుమారుడు వెంకటకృష్ణను ఫోన్లో పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, మాజీ ఎంఎల్‌సి కరణం బలరామకృష్ణమూర్తి కారంచేడు చేరుకుని అక్కయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కయ్య మృతికి సంతాపం తెలిపారు.

జెసికి వినతిపత్రం అందజేస్తున్న విఆర్‌ఎలు

## తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

తెలంగాణ తరహాలో విఆర్‌ఎలకు పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద విఆర్‌ఎలు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా సంయుక్త కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ విఆర్‌ఎలకు నైట్ డ్యూటీలు వేయరాదని అన్నారు. పెన్షన్ పంపిణీని విఆర్‌ఎలకు బాధ్యత ఇవ్వటం సరైన చర్య కాదన్నారు. విఆర్‌ఎల పదోన్నతులను వెంటనే ఇవ్వాలని కోరారు. విఆర్‌ఎ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కరిముల్లా, మౌలాలి, రాము, ప్రసాదు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కొండయ్య

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాశక్తి - చీరాల**

ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సత్వరమే పరిష్కరించాలని శాసన సభ్యులు కొండయ్య అధికారులను ఆదేశించారు. స్థానిక తెలుగు దేశం కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని 33 వార్డుల్లో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై కమిషనర్ అబ్దుల్ రషీద్‌ను ఆరా తీశారు. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, పారిశుద్ధ్యం మెరుగుదలకు అవసరమైన పూర్తి పనులు గుర్తించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుకు విషయాలపై పూర్తి నివేదిక అందించాలని అన్నారు. హౌసింగ్ లబ్ధిదారులను గుర్తించాలని గృహని ర్మాణ శాఖ అధికారులకు సూచించారు. గతంలో ఇళ్ళ నిర్మాణాలు ఎన్ని పూర్తయ్యాయో, ఎన్ని అసంపూర్తిగా ఉన్నాయో, నూతన లబ్ధిదారులు ఎంత మంది ఉన్నారో పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురా వాలని అన్నారు. సమావేశంలో చీరాల, వేటపాలెం తహశీల్దారులు గోపీకృష్ణ, పార్వతి, ఎంపిడిఒలు, మునిసి పల్ టిపిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక

**ప్రజాశక్తి - చీరాల**

విద్యార్థి కీర్తి మహేష్

విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతి డిగ్రీ కళాశాల బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి అక్కాయపాలెంకు చెందిన కీర్తి మహేష్ రాష్ట్ర స్థాయి యూనివర్సిటీ అంతర్ కళాశాల క్రాస్ కంట్రీ రన్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. వైవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల్లో జరిగిన ఈ పోటీల్లో మహేష్ ద్వితీయ స్థానంలో నిలిచి ఈ నెల 17, 18, 19 తేదీల్లో బెంగుళూరులోని మంగుళూరు యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా మహేష్‌కు శిక్షణ ఇచ్చిన పిడి యేసురెడ్డిని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న

# మేస్త్రీలను కొనసాగించాలని ధర్నా

**ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్**

ఒంగోలు నగరపాలక సంస్థలో పారిశుధ్య విభాగంలో మేస్త్రీలుగా పనిచేస్తున్న వారిని అలాగే కొనసాగించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర కార్యదర్శి టి.విజయ మాట్లాడుతూ మేస్త్రీలుగా పనిచేసే వారిని మేస్త్రీలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. మేస్త్రీల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు టి. మహేష్ మాట్లాడుతూ మేస్త్రీల సంఖ్య అధికంగా ఉందనే కారణంతో వారిని ఇతర పనులకు పురమాయించడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మేస్త్రీల వ్యవస్థ కొనసాగుతోందన్నారు. ఒంగోలు కార్పొరేషన్‌లో ఎలాంటి సర్క్యులర్, జీవో ఇవ్వకుండా మేస్త్రీలను విధుల నుంచి తొలగించడాన్ని ఖండించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కక్షపూర్తితంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్టోబర్‌లో మేస్త్రీలు పనిచేసినా వారికి మస్టర్ వేకుండా జీతాలు ఆపినట్లు తెలిపారు. దీంతో మేస్త్రీలుగా ఉన్న కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు వాస్తవాలు గమనించి వారికి అక్టోబర్ నెల వేతనాలు ఇవ్వాలని, మేస్త్రీలుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు యు. రత్నకుమారి, కార్మికులు కె.ఆదినారాయణ, సిహెచ్. వెంకటేశ్వర్లు, టి.వెంకట్రావు, రమేష్, నవీన్, అజయ్, ప్రశాంత్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం

## విద్యార్థినులకు అభినందనలు

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత నెల 28,29 తేదీలలో అండర్-19 విభాగంలో రాష్ట్రస్థాయిలో 68వ యోగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన టిఎం.దేవశ్రీతన్వి, ఎం.గౌరీ, షేక్ తస్మిన్, వై.ముకుంద, శ్రావ్య, బి.పూజిత ద్వితీయ స్థానంలో సాధించారు. అండర్-19 వ్యక్తిగత విభాగంలో ఏ.దేవశ్రీ తన్వి జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికైంది. వ్యక్తిగత విభాగంలో స్టాండ్ బైగా ఎం.గౌరీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.మహాలక్ష్మి తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విదార్థినులు, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎల్.లావణ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**ప్రజాశక్తి-టంగుటూరు**

జరుగుమల్లి మండలం చిరికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనూరాధ తెలిపారు. చీమకుర్తిలో ఈనెల 2న నిర్వహించిన అండర్-14, 17 విభాగాల్లో బాల, బాలికలకు స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అండర్-14 విభాగంలో భూమా దీక్ష, కె. సియోను కృప, నేతి శ్రీకర్, సాయి , టి. హర్ష పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు.ఈ నెల 6,7 తేదీల్లో అన్నమయ్య జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొనున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా అండర్ -17 విభాగంలో టి. సతీష్, కె.కౌశిక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, వ్యాయామ ఉపాధ్యాయుడు మురళీ మోహన్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు అభినందించారు.

## రైతులకు అవగాహన

**ప్రజాశక్తి-కొండపి**

మండలపరిధిలోని మూగచింతల, నెన్నూరుపాడు, పెరిదేపి గ్రామాల్లో పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ డి.విజయ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎక్కువ మంది రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పొగాకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. పొగాకు కొనుగోలు సమయంలో ధరలు తగ్గి రైతులకు నష్టపోతున్నట్లు తెలిపారు. ఈ నేపత్యంలో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలైన శనగ, మినుము,కంది, బొబ్బర్లు సాగు చేసుకోవాలన్నారు. శనగ పంట సాగు చేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే పంటను సాగు చేసి ఆదాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.వెంకట్రావు, హెచ్.జ్యోత్స్న కె.శ్రీకాంత్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగుపై రైతులకు శిక్షణ

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

మండల పరిధిలోని పాకల గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం వారి ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ పీడీ ఎం.సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పంటల యాజమాన్యంపై సరైన అవగాహన పెంచుకోవాలన్నారు. పంటలను చీడ పీడల నుంచి కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చు తగ్గించుకోవాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం శిక్షణా సమన్వయకర్త ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ జి.రమేష్ మాట్లాడుతూ వరిలోని రకాలు, నారు మడుల్లో యాజమాన్యపద్ధతులు గురించి వివరించారు. అనంతరం వివిధ పంటలలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి ముద్రించిన కరదీపికను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఒ వి.సుధాకర్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయశాఖ అధికారులు వి. వెంకటశేషమ్మ, శైలజ, వ్యవసాయ విస్తరణాధికారి, విఎఎలు, పాల్గొన్నారు.

**టంగుటూరు :** ప్రకృతి వ్యవసాయ పద్దతుల్లో పంటలు సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆత్మ పీడీ ఎం. సుబ్రహ్మణేశ్వరరావు తెలిపారు. జరుగుమల్లిలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో ఆత్మ ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు వత్తి నైపుణ్యంపై శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా శిక్షణా కేంద్రం సమన్వయకర్త ఎస్. రామ్మోహన్ మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయంలో ప్రతీ అంశం చాలా సూక్ష్మమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ జి. రమేష్ , ఏదుల శ్రీనివాస రెడ్డి, టి.విజయలక్ష్మి, వై. వెంకటరావు., ఎఒ డి. యుగంధర రెడ్డి , జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు శైలజ, వి.వెంకట శేషమ్మ, వ్యవసాయ విస్తరణాధికారులు, ప్రకతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

# జీరో ప్రమాదాలే లక్ష్యంగా పనిచేయాలి

డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్

**ప్రజాశక్తి-చీమకుర్తి**

జీరో ప్రమాదాలే లక్ష్యంగా కార్మికులు పనిచేయాలని హైదరాబాద్‌కు చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్ తెలిపారు. రామతీర్థంలోని వీటీసీ సెంటర్‌లో 22వ గ్రానైట్ గనుల భద్రత వారోత్సవాలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పిటిసి సెంటర్ అధ్యక్షుడు ఆర్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భూషణ్ ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న కార్మికులు మాత్రమే గనులలో పనిచేయాలన్నారు. సుచితులైన శిక్షకుల పర్యవేక్షణలో పనిచేయాలని పేర్కొన్నారు. డైరెక్టర్ ఆఫ్ మైండ్ సేఫ్టీ సుప్రీవో చక్రవర్తి మాట్లాడుతూ భద్రత నిరంతర ప్రక్రియగా సాగాలన్నారు. కార్మికులకు శిక్షణ పొందటానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ కే.జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ క్వారీలలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రమాదరహిత క్వారీయింగ్ జరిగే విధంగా యాజ మాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అధికారులు టీములుగా ఏర్పడి వివిధ క్వారీలలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 17న భద్రత వారోత్సవాల ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు సేఫ్టీ వీక్ కమిటీ అధ్యక్ష , ఉపాధ్యక్షులు చలువాది బదరీ నారాయణ, రవి తెలిపారు. ఈ సందర్భంగా గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూషణ్ ప్రసాద్ సింగ్, సుప్రీవో చక్రవర్తి, కె జ్ఞానేశ్వర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గెలాక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అజీమ్, విటిసి అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, హంస గ్రానైట్స్ ప్రతినిధి చంద్రారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, వివిధ క్వారీల మేనేజర్లు జయరామిరెడ్డి, జయ మినరల్స్ ప్రసాద్, టివి. మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులను సన్మానిస్తున్న గ్రానైట్ కంపెనీల యాజమాన్యం

## నైపుణ్య గణనపై శిక్షణ

**ప్రజాశక్తి - మద్దిపాడు**

పగడ్బందీగా నైపుణ్య గణనను చేపట్టాలని ఎంపిడిఒ జ్యోతి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బందికి మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది క్లస్టర్ వారీగా ఇంటింటికి వెళ్లి యాప్‌లో నిరుద్యోగుల వివరాలు నమోదు చేయాలన్నారు. యాప్‌లో ఎలా నమోదు చేయాలనే విషయాల గురించి క్షుణ్ణంగా వివరించారు. నైపుణ్య గణనతో నిరుద్యోగుల వివరాలు పూర్తి స్థాయి వెల్లడవుతాయన్నారు. యాప్‌లో వివరాలు నమోదు చేసేటప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే తమ దష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఇఒఆర్‌డి రఘుబాబు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామ సభలు

**ప్రజాశక్తి-కొండపి**

మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి పనులు గుర్తించి ప్రణాళికలు రూపొందించేందుకు గ్రామాల్లో మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎపిఒ మహాలక్ష్మి తెలిపారు. ఈనెల 5న చిన్న వెంకన్నపాలెం,6న అనకర్లపూడి, 7న మూగచింతల, 8న పెరిదేపి, 9న ఇలవర, 12న పెదకండ్లగుంట, 13న వెన్నూరు, 14న ముప్పరాజు పాలెం, 15న చోడవరం, 17న గోగినేనివారిపాలెం, 19న కట్టుబడి పాలెం, 20న చినకండ్లగుంట, 21న గుర్రపడియ, 22న మిట్టపాలెం, 24నముప్పవరం, 26న నెన్నూరు పాడు, 27న కొండపి, 28న కె.ఉప్పలపాడు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎపిఒ తెలిపారు.

## భారతికి ఎమ్మెల్యే బిఎన్ నివాళి

**ప్రజాశక్తి-మద్దిపాడు**

మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు గ్రామానికి చెందిన కసుకుర్తి భారతి అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం గురించి తెలుసుకున్న సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ భారతి మృతదేహాన్ని సోమవారం సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచి మండవ వెంకటస్వామి, దాసరి రమేష్, దారా సుధాకర్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండయ్య

## ప్రజా సమస్యలు గుర్తించండి

**ప్రజాశక్తి - చీరాల**

నియోజకవర్గంలో ప్రజల ఇబ్బందులను స్థానిక నాయకులు గుర్తించాలని ఎంఎల్ఎ కొండయ్య కార్యకర్తలు, నాయకులకు సూచించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో చీరాల, వేటపాలెం మండలాల నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులును ఆయా ప్రాంతాల నాయకులు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి చీరాల, వేటపాలెం మండలాల అధ్యక్షులు గంజి పురుషోత్తం, బొగ్గుల పార్థసారథి, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి గుద్దంటి చంద్రమౌళి, పొగడ దండ రవికుమార్ పాల్గొన్నారు.

పథకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి

## విద్యార్థులకు అభినందన

**ప్రజాశక్తి - వేటపాలెం**

ఆటలు శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని స్థానిక బిబిహెచ్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గుద్దంటి ఆదిలక్ష్మి అన్నారు. స్థానిక కళాశాలలో విద్యార్థుల అభినందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీరాల వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ నందు జరిగిన క్రాస్ కంట్రీ రేసింగ్ 10కెఎం టోర్నమెంట్ నందు తమ విద్యార్థులు పథకాలు సాధించటం గర్వకారణంగా ఉందన్నారు. పోటీలో కాలేజీకి చెందిన విద్యార్థులు బి శ్యాం, అభిషేక్, వేణు, హేమంత్, వెంకట భార్గవ్, నయాసో గెలుపొందినట్లు చెప్పారు. ఈ పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు.

మాట్లాడుతున్న తహశీల్దారు ఎం శ్రీనివాసరావు

## యానాదులకు ఆధార్ కార్డు నమోదు

**ప్రజాశక్తి - రేపల్లె**

మండలంలోని యానాది కులాల వారికి ఆధార్ కార్డు నమోదు కార్యక్రమం చేపట్టామని తహశీల్దారు ఎం శ్రీనివాసరావు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీల్లో ఆధార్ కార్డు లేని ఎస్టి యానాది కులాలకు చెందిన వారందరికీ బొబ్బర్లంక, కైతపల్లి, వడ్డీవారిపాలెం, పిరాట్లంక, విశ్వేశ్వరం గ్రామాల్లో విఆర్ఒలు, సచివాలయ సిబ్బంది వివరాలు సేకరించి గ్రామ పెద్దలతో పంచినామా నిర్వహించి డాక్యుమెంటేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డ్ నమోదుపై ఎస్టీ యానాదులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.

# ఎస్ఐపై స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

తమకు సంబంధంలేని కేసులు తమపై బనాయించి వాటిని అంగీకరించాలని ఎస్ఐ ఎం శివయ్య తమపై ఒత్తిడి తెస్తున్నారని వైసిపి నాయకులు పిజి అరుణ్‌శాస్త్రి, మోర్ల కోటేశ్వరరావు, గోలి శ్రీనివాసరావు ఎస్పీకి బాపట్లలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది సెప్టెంబర్ నెలలో భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం నాయకుడు సాయిబాబా తమపై దాడి చేయగా గాయలపాలై పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాధితులు వివరించారు. అదే రోజు టిడిపి నాయకుడు సాయిబాబా కూడా తమపై కౌంటర్ కేసు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇరువురి కేసులను ప్రాథమిక దర్యాప్తు అనంతరం కేసు నమోదు చేశారని చెప్పారు. 14 నెలల తర్వాత కేసు విచారణకు 41నోటీసులు ఇచ్చే నెపంతో తమను పోలీసు స్టేషన్‌కు పిలిపించి నోటీసులు ఇచ్చారని తెలిపారు. అనంతరం సాయిబాబా చేసిన ఫిర్యాదులో ఆయన చరవాణిని, కొంత నగదును దొంగిలించినట్లుగా కేసు నమోదైందని, ఆ కేసును అంగీకరించినట్లుగా వ్రాతపూర్వకంగా ఇవ్వాలని తమపై ఒత్తిడి తెచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. చేయని తప్పును తాము అంగీకరించడానికి ఒప్పుకోలేదని అరుణశాస్త్రి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావును దుర్భాషలాడుతూ పలు విధాలుగా భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యాఖ్యలు చేశారన్నారని

మాట్లాడుతున్న పిజి అరుణశాస్త్రి

ఆరోపించారు. వీరితో దొంగతనం చేసినట్టుగా ఒప్పించమని సదరు తెలుగుదేశం నాయకుడు సాయిబాబా అనుక్షణం తనను ఒత్తిడి చేస్తున్నారని ఎస్ఐ తెలిపినట్లు వారు ఆరోపించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కేసును అంగీకరిస్తున్నట్లుగా వ్రాసి ఇవ్వాలని స్టేషన్‌లోనే నిర్బంధించినట్లు బాధితులు పేర్కొన్నారు. బాధితుల్లో శ్రీనివాసరావుకు మధుమేహం వ్యాధి ఉండటంతో కనీసం భోజనానికి, మందు బిళ్ళలు తీసుకునేందుకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విధంగా అధికార పార్టీ కార్యకర్తలా ప్రవర్తిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్ఐ శివయ్యపై విచారణ జరిపి తమకు రక్షణ కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

గ్రామీణ ప్రాంత మహిళలకు రోటరీ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ నిర్వహించడం అభినందనీయమని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌వలి అన్నారు. అమ్మ ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ఆధ్వర్యంలో స్థానిక కొణిదెన రోడ్డు నందు మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని అయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాదర్ వలి మాట్లాడుతూ రెడీ మేడ్ రంగం ప్రవేశించాక టైలరింగ్ వ్యవస్థ అంతరించిపోతున్న దశలో మహిళలకు కుట్టు శిక్షణ అందించడం ద్వారా మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి దోహద పడుతుందని అన్నారు. కుట్టు శిక్షణ పొందడం ద్వారా మహళలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు యూనిఫారం కుట్టడం ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. అమ్మ ఆశ్ర

శిక్షణ ప్రారంభిస్తున్న ఖాదర్ వలి

మం అధ్యక్షులు గుంటుపల్లి చందు మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మార్టూరులో నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొణిదెన రోడ్డులోని అమ్మ ఆశ్రమంలో 20రోజుల ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**ప్రజాశక్తి - పంగులూరు**

నెల్లూరులో ఈనెల 2, 3 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన స్టేట్ మీట్ యోగ ఛాంపియన్ షిప్ పోటీల్లో మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ 14 కేటగిరీలో నాయపాము శృతి ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. నేషనల్ స్టాండ్ బై పోటీలో కె సరిత అండర్ 14 విభాగంలో ఎంపికైంది. టీం ఈవెంట్‌లో మూడవ స్థానాన్ని పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు పిడి కొండ ప్రతిమ తెలిపారు. నాయపాము శృతికి వ్యక్తిగత విభాగంలో మొమెంటో

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బహుకరించారు. విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం చందలూరు గిరిజ, గ్రామ పెద్దలు అభినందించారు.

# వికలాంగుల సంక్షేమ కార్యాలయం ఏర్పాటుచేయాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

జిల్లా కేంద్రమైన బాపట్లలో దివ్యాంగుల సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ జనసేన దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు గోగన ఆదిశేషు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు దివ్యాంగులతో కలిసి కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఆయన మాట్లాడారు. బాపట్ల జిల్లా ఏర్పడి మూడేళ్లు పూర్తి కావస్తున్నప్పటికీ దివ్యాంగుల సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయక పోవడం సోచనీయమని అన్నారు. ఇదే సమస్యపై గతంలో అనేసార్లు వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు స్పందన లేదన్నారు. జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కొరకు ర్యాంపులు, వీల్‌ఛైర్లు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యావంతులైన దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దామాషా పద్ధతిలో

కలెక్టరేట్ వద్ద దివ్యాంగులు

కల్పించాలని కోరారు. పట్టణాల్లో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో 5శాతం షాపులు దివ్యాంగులకు కేటాయించాలని కోరారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలు అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. పాత్రు బాలసుందర్, కంది వెంకటరెడ్డి, వీరరాజు, జానీ భాష, జయ ప్రకాష్ పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసు నమోదు

**ప్రజాశక్తి - అద్దంకి**

అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్న ఘటనపై అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు. పట్టణంలోని శ్రీనగర్‌లో నివాసం ఉంటున్న రామజనేయులు, వెంకట రత్నం దంపతుల కుమార్తె స్వప్నతో రామనగర్‌కు చెందిన పరిటాల శ్రీనివాసరావు, శ్రీదేవి ఏకైక కుమారుడు, సాఫ్ట్ వేర్ ఉద్యోగైన పరిటాల శ్రీకాంత్‌తో మూడేళ్ల క్రితం వివాహం జరిపారు. వివాహ సమయంలో కట్న కానుకల క్రింద 2ఎకరాల వ్యవసాయ భూమి, 40సవర్ల బంగారు ఆభరణాలు అందించారు. వారికి ఒక పాప ఉంది. అప్పటి నుండి తమకు వారసుడు కావాలని, నిన్ను పెళ్లి చేసుకోవడం వల్లనే ఆడ పిల్ల పుట్టిందని దంద్రుల మాటలు విని భర్త శ్రీకాంత్ వేదింపులు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా, మానసికంగా సభ్య సమాజం తలదించుకునే విధంగా అసభ్య పదజాలంతో వేదనకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులు ఆమె పేర్కొన్నారు. గత ఆగస్టు నెల మధ్యలో తాను అతనికి అక్కర్లేదని, పుట్టింటికి వెళ్ళిపొమ్మని బలవంతంగా ఇంటి నుండి గెంటివేశారని పేర్కొన్నారు. బాధితురాలు చేసేదేమి లేక ఇటీవల తల్లిదండ్రులు, పెద్ద నాన్నలను తీసుకొని అత్త వారింటికి వెళ్లి విషయం అడుగుతున్న సందర్భంలో బాధితురాలిని భర్త శ్రీకాంత్ భార్య బంధువులపై ఘర్షణకు దిగినట్లు తెలిపారు. తన భర్త, తన అత్త, మామలు, ఆడ బిడ్డపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని బాధితురాలు పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాశక్తి - రేపల్లె**

పట్టణంలోని రైల్వే స్టేషన్ బయట గుర్తు తెలియని వ్యక్తి (65) మృత దేహం లభ్యమైంది. గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని అందిందని సమాచారంతో అక్కడికి చేరుకొని పరిశీలిం చినట్లు ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఆ వ్యక్తి అప్పటికే మృతిచెందాడని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సమీక్ష సమావేశంలో ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని

## చెత్త వేర్వేరుగా సేకరించాలి

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

ప్రతి గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలని ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. ప్రతి పంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించేందుకు హరిత రాయబారులను నియమిం చాలని సూచించారు. 15రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించి తాగునీరు అందించాలని చెప్పారు. మంచినీటిని క్లోరినేషన్ చేసిన తర్వాత సరఫరా చేయాలని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించ తలపెట్టిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈఒపీఆర్డి శ్రీనివాసన్, పంచాయతీ కార్యదర్శులు విజయబాబు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## అలవలపాడులో చోరీ

**ప్రజాశక్తి - పంగులూరు**

మండలంలోని అలవలపాడు గ్రామానికి చెందిన గుంజి అంకమ్మరావు భార్య గుంజి అనిత పొలం పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్ళింది. సాయంత్రం 3గంటల సమయంలో ఇంటికి వచ్చి చూసుకోగా ఇంటి తాళం పగలగొట్టి ఉందని పిర్యాదు చేసినట్లు ఎస్ఐ వినోద్‌బాబు తెలిపారు. బీరువాలోని మూడు జతల కమ్మలు, రెండు మాటీలు, ఒక చైన్, ఒక తాళిబొట్టును దొంగలు అపహరించినట్లు చెప్పారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంగా వయోజన విద్య

సమావేశంలో పర్చూరు ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్

**ప్రజాశక్తి - పర్చూరు**

నిరక్షరాస్యులైన వయోజనులకు విద్య నేర్పించాలని ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్ సూచించారు. 15ఏళ్లు దాటిన స్త్రీ, పురుషులను గుర్తించి వారికి ఆధునిక డిజిటల్ విధానంలో విద్య నేర్పించాలని మహిళా సంఘ సభ్యులను కోరారు. స్థానిక సీడీపీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన విఓఎల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలివిడతలో 10నుండి 15మంది నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించాలని అన్నారు. వాటికి కావాల్సిన పరికరాలను ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు మనోరంజన్, సిడిపిఒ సుభద్ర, ఎపిఎం రామకృష్ణ, సిసిలు విజయ్ కుమార్, శ్రీనివాసమూర్తి, ప్రమీల, నరసింహారావు పాల్గొన్నారు.

**భట్టిప్రోలు :** మండలంలో నిరక్షరాస్యులైన మహిళను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత డ్వాక్రా మహిళలపై ఉందని ఎంపిపి డివి లలిత కుమారి చెప్పారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 56మంది 'ఉల్లాస' విద్యా వాలంటీర్లకు సోమవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమ మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చి 5 నాటికి నిరక్షరాశ్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జడ్పిటిసి టి ఉదయం భాస్కరి మాట్లాడుతూ వాలంటీర్లు అందరూ శిక్షణను సద్వినిగం చేసుకోవాలని అన్నారు. ఎంపిడిఒ ఎస్‌వి రమణ మాట్లాడుతూ కేరళ రాష్ట్రం తరహాలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒక్కరు అక్షరాస్యత సాధించాలని అన్నారు. మహిళా అక్షరాస్యత వారి కుటుంబంతోపాటు గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వయోజన విద్యా సూపర్వైజర్ సిహెచ్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ నిరక్షరాస్యులను విద్యావంతులుగా చేసి మార్చి 5న నిర్వహించే రాత పరీక్షల్లో పాల్గొనే విధంగా సిద్ధం చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు మేక శ్రీనివాసరావు, ఈఒపిఆర్డి ఊహారాణి, ఎంఈఒ నీలం దేవరాజ్, మండల సమైఖ్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ ఫజరున్నిసా పాల్గొన్నారు.

**వేటపాలెం :** జీవితకాలం అభ్యాసన కొనసాగించే విధంగా అవగాహన కల్పించాలని ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలోని ఐసిడిఎస్ సమావేశాలు నందు డిఆర్డిఎ సహాయ ప్రాజెక్టు మేనేజర్ ఆధ్వర్యంలో వయోజన విద్య వాలంటరీ టీచర్లకు స్థాయి శిక్షణ నిర్వహించారు. సమాజంలో అందరూ జీవితకాల అభ్యాసన అవగాహన కలిగించడానికి ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చీరాల డివిజన్ వయోజన విద్యా పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్ వాలంటరీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. బడికి వెళ్లే వయసులో చదువుకు నోచుకోని 15 ఏళ్లు దాటిన వయోజనులను గుర్తించాలని అన్నారు. క్రియాత్మక, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత అందించాలని అన్నారు. విద్యావంతులైన విఓఎ, ఎస్‌హెచ్‌జి, సిసిలు వాలంటరీ టీచర్లుగా వ్యవహరించాలని అన్నారు. ఒక్కొక్క వాలంటరీ టీచర్ 10మంది అభ్యాసకులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ జెవి సుబ్బయ్య, ఈఓఆర్డి అన్నం శ్రీనివాసరావు, ఎపిఎం కాటి అంజిబాబు, సిసిలు, విఓఎలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భట్టిప్రోలు ఎంపిపి డివి లలిత కుమారి

మాట్లాడుతున్న వేటపాలెం ఎంపిడిఒ ఎం రాజేష్‌బాబు

## అపార్ సమస్యలు పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

అపార్ నమోదులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ డిమాండ్ చేశారు. దేశంలోని విద్యార్థులందరికీ అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) పేర వన్ నేషన్-వన్ ఐడి కార్డును అందుబాటులోకి తీసుకురానుందన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా అపార్ నమోదు చేసుకోవాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు అన్ని ప్రాంతాల్లో నమోదు జరుగుతుందన్నారు. అపార్ నమోదు చేసుకోవాలంటే ఆధార్ కార్డులోని తప్పులు సరి చేసుకోవాలని, పుట్టిన తేదీ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇందు కోసం విద్యార్థులు ఆధార్ సరిచేయడం, పుట్టిన తేదీ సర్టిఫికెట్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రతి పాఠశాల కేంద్రంగా ఆధార్, పుట్టిన తేదీ సర్టిఫికేట్ జారీ చేసే విధంగా తగిన సిబ్బందిని నియమించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు.

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

## షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

**ప్రజాశక్తి - వేమూరు**

ఈనెల 6న విజయవాడలో జరగనున్న ఎబౌవ్ 45 విభాగంలో ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి షెటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు నియోజకవర్గంలోని భట్టిప్రోలు మండల సమైక్య కేంద్రం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ జి శ్రీమన్నారాయణ ఎంపికయ్యారు. అండర్ 45 విభాగంలో అమర్తలూరు మండలంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం రవికాంత్ ఎంపికయ్యారు. జిల్లాలో అండర్ 45 విభాగంలో జె పంగులూరు మండలంలోని వలపర్ల జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె జాకబ్, చందోలు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం హరికృష్ణ ఎంపికయ్యారు. అబౌవ్ 45 విభాగంలో చిన్నగంజాం మండలం పెద్దపల్లిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి హరి పురుషోత్తం, చీరాల మండలం వాడరేవు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ మురళి ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు భట్టిప్రోలు ఎపిఎం శ్రీమన్నారాయణ తెలిపారు.

## విజేతలకు బహుమతులు పంపిణీ

**ప్రజాశక్తి - చీరాల**

రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్తంగా స్థానిక రోటరీ భవన్‌లో వారం రోజులుగా నిర్వహించిన యువజన వారోత్సవాల్లో విజేతలైన బాల, బాలికలకు ఆర్‌డిఒ టి చంద్రశేఖర్ నాయుడు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ టి రమేష్ చంద్ర, గౌతమి సంస్థల చైర్మన్ ముట్టే చినవెంకటేశ్వర్లు (ఎంవి) చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. రాబోయే సంవత్సరం ఇండోర్ గేమ్స్ మాత్రమే కాకుండా అవుట్ డోర్ గేమ్స్ అయిన వాలీబాల్, పుట్ బాల్, ఖోఖో పోటీలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, చైర్మన్ వలివేటి మురళీకృష్ణ, పోలుదాసు రామకృష్ణ, బి హేమంత్ కుమార్, జివై ప్రసాద్, చీరాల కృష్ణమూర్తి, ఎస్‌వి స్వామి, శీరాం రమేష్, టి లక్ష్మిప్రతాప్, గుర్రం రాఘవరావు, డివి సురేష్, డాక్టర్ ఐ బాబూరావు, ఎం శ్రీనివాసరావు, రామారావు, లక్ష్మి, భాను, రమా, సుభాషిణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆర్‌డిఒ

## ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న విద్యార్థులు

**ప్రజాశక్తి - చీరాల**

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అంతర్ కళాశాల క్రాస్ కంట్రీ మెన్ అండ్ ఉమెన్ 10 కిలోమీటర్ల పోటీలలో వైఎ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఈనెల 18న కర్ణాటకలోని మంగళూరు యూనివర్సిటీలో జరుగు క్రాస్ కంట్రీ మెన్ అండ్ ఉమెన్ పోటీలకు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ తరపున పాల్గొనేందుకు ఎంపికయ్యారు. మొదటి సంవత్సరం విద్యార్థిని స్వాతి, శివ దుర్గ, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని దీపిక, లక్ష్మి కుమారి, కె రమ్య, దుర్గ భవాని మహిళా టీంకు ఎంపికయ్యారు. పురుషుల జట్టుకై అమృత డిగ్రీ కాలేజీ విద్యార్థి వెంకట గోపాలకృష్ణ, చిన్న, భారతి డిగ్రీ కాలేజి విద్యార్థి మహేష్, విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కాలేజీ విద్యార్థులు పి కార్తీక్, కె నాగంజనేయులు, భరత్ కుమార్ ఎంపికయ్యారు. వీరికి యూనివర్సిటీ అబ్జర్వర్‌గా ఒంగోలు స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ దేవీ వర ప్రసాద్, సెలక్షన్ కమిటీ సభ్యులు ఉలవపాడు పిడి జి సాయి సురేష్, కనిగిరి పిడి బి రమేష్ బాబు వ్యవహరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా జిపిఎం నీలకుమారి, ప్రిన్సిపాల్ అండ్ చైర్మన్ డాక్టర్ మురళీ, ఎంఎస్ఆర్ కోచ్ మద్దులూరి వేణు విజయవంతంగా నిర్వహించారు. అంతర్ యూనివర్శిటీ జట్టుకు ఎంపికైన విద్యార్థులను డాక్టర్ ఐ బాబూరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ మురళి, పిడి నీల కుమారి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ ఐ బాబురావు

## రసాయనిక రహిత కూరగాయల స్టాల్స్ ప్రారంభం

**ప్రజాశక్తి - సంతమాగులూరు**

ప్రకృతి సిద్ధమైన, పురుగు మందులు లేని ఆకుకూరలు, కూరగాయలను ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఎఒ లావణ్య తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో మండల సమైఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆకుకూరలు, కూరగాయలు స్టాల్స్ ఆమె సోమవారం ప్రారంభించారు. ఐసిఆర్పి ఆధ్వర్యంలో విత్తనాలు సరఫరా చేస్తూ కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రంలో తక్కువ ధరలకు ప్రజలకు ఆకుకూరలు, కూరగాయలు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇదే తరహా కూరగాయలు, ఆకుకూరలను రైతులు సాగు చేయాలని కోరారు. ఆరోగ్యవంతమైన పంటల దిగుబడి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎపిఎం హనుమంతరావు, ఎంటి శిరీష, వెంకటలక్ష్మి, రాజి, బాజీ, నాగూర్ వలి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన ఎస్పీ తుషార్ డూడి

## చట్టబద్ధంగా సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

చట్టబద్ధంగా అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) సోమవారం నిర్వహించారు. ఫిర్యాదీదారుల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 34 మంది అర్జీలను అందజేశారు. వచ్చిన అర్జీలను చట్ట పరిధిలో వేగంగా పరిష్కరించాలని, వద్దుల, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనివ్వాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతుందని, ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో తెలుపవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## స్పందనలో ఆరు వినతులు

**ప్రజాశక్తి -రేపల్లె**

స్పందన అర్జీలను సత్వరం పరిష్కరించాలని ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి సిబ్బందిని అదేసించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఆరు అర్జీలు అందాయని అన్నారు. రేపల్లె పట్టణ కాపురాస్తుడైన షేక్ ఆరీవుల్ల అనువ్యక్తి తన భూమిని సర్వే నెంబర్ 142-5ను 22ఎ జాబితా నుండి తొలగించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

## నటరత్న బండారు వర్ధంతి

**ప్రజాశక్తి అద్దంకి**

ప్రముఖ రంగస్థలం నటుడు, సత్య హరిచంద్ర పాత్రధారి బండారు రామారావు పట్టణంలోని నంబూరు వారిపాలెంలో, ఒంగోలులోని విగ్రహం వద్ద 47వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నటనకే ప్రాధాన్యత నిచ్చి సత్య హరిచంద్ర పాత్రకు ప్రాణం పోసి, ఎంతో మంది కళాకారులకు ఆదర్శమై, ఉపాధ్యాయ వృత్తినే వదులుకొని, ప్రజలచే జేజీలు పలికించుకొని, కవులు చేత శభాష్ అనిపించుకున్న ఏకైక నటుడు బండారు రామారావు అని సహచర బంధువు ఆనంద్ అన్నారు. కొన్ని కారణాల చేత అద్దంకి ఆణిముత్యాలు, బ్రదర్స్ అని పుస్తకావిష్కరణ నిలిచిపోయిందని అన్నారు. బండారు రామారావు కుమార్తె బండారు పద్మావతి చనిపోవడంతో ఈ పుస్తకావిష్కరణ ఆగిపోయిందని తెలిపారు. పుస్తకావిష్కరణ త్వరలో జరుగుతుందని తెలిపారు.

## నైపుణ్య గణన పక్కాగా నిర్వహించాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

ప్రతి కుటుంబంలో 15ఏళ్ల నుండి 55ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరి వృత్తి, ఉపాధి, నిరుద్యోగ నైపుణ్యంపై కార్యదర్శులు గణాంక వివరాలు సేకరించాలని ఎంపిడిఒ బి బాబు రావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నైపుణ్య గణనపై శిక్షణ సోమవారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రధానంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా నైపుణ్య గణన నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా కార్యదర్శులు పక్కా ప్రణాళికతో నైపుణ్య గణన నిర్వహించాలని అన్నారు. త్వరితగతిన నైపుణ్య గణన పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఇఒ పిఆర్‌డి పులి శరత్ బాబు, రిసోర్స్ పర్సన్స్ బడుగు కిరణ్, రంగ సాయి, కార్యదర్శి పల్నాటి శ్రీరాములు పాల్గొన్నారు.

# నియంతృత్వ పోకడలను ప్రతిఘటిద్దాం

- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు
- అన్ని వర్గాలకు రైతాంగానికి అండగా ఉండాలి
- 26న ఒంగోలు సాంస్కృతిక సమ్మేళనం
- జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో రైతాంగం, ప్రజల పట్ల ప్రధాని మోడీ అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను ప్రతిఘటించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపు నిచ్చారు. దేశం ఆర్థికాభివృద్ధిలో చైనా కంటే ముందు ఉందని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రధాని ప్రగల్భాలు పలుకుతున్నారని, దేశంలోని రైతాంగానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఒంగోలు సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో ఈనెల 26వ తేదీ జరగనున్న సాంస్కృతిక సమ్మేళనంపై రచయితలు, కవులు, ప్రజా నాట్యమండలి వంటి సాంస్కృతిక సంస్థల ప్రతినిధులతో ముందస్తు సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశంలోని సంపదను 13 శాతం ఉన్న కార్పొరేట్ సంస్థలకు ప్రధాని మోడీ దోచి పెడుతున్నారన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో చైనా కంటే మెరుగైన స్థితిలో ఉన్నట్లు ప్రగల్భాలు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నిర్లిప్తంధోరణలపై సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 26న ఒంగోలులో సాంస్కృతిక సమ్మేళనం జరుగుతుందన్నారు. కవులు, రచయితలు, ప్రజా సంఘాలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కళారూపాల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించటం సంతోషంగా ఉందన్నారు. కళలు ప్రయోజనం, ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజా నాట్యమండలి ఏర్పాటు అయిందన్నారు. రైతాంగ ఉద్యమంలో ప్రజా నాట్యమండలి తన పాత్రను పోషిస్తుందని, కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. పడమటి గాలి రచయిత పాటిఒడ్డ ఆనందరావు మాట్లాడుతూ రైతాంగ పోరాటాలపై ఈనెల 26న సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమం చేపట్టడం ముదావహమన్నారు. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, రైతులు, రైతు కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదన్నారు. తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ చిట్టచివరి స్థానంలో, అప్పులలో మొదటిస్థానంలో ఉందన్నారు. రైతాంగ పోరాటాలపై జరిగే సాంస్కృతిక సమ్మేళనంలో తాను నాటికను ప్రదర్శిస్తామని, అందుకు అవసరమైన నటులు ముందుకు రావాలని కోరారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న మాట్లాడుతూ ఒంగోలులో జరిగే సాంస్కృతిక సమ్మేళనంలో ర్యాలీ చేపడితే ఒక కళారూపం, సభలో ఒక రూపకం ప్రదర్శిస్తామన్నారు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఉబ్బా కోటేశ్వరరావు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా, సమన్వయంతో ముందుకు సాగితే సాంస్కృతిక సమ్మేళనం విజయం సాధిస్తుందని, అందుకు ప్రజానాట్యమండలి కళాకారులు ముందు ఉంటారన్నారు. ఏపి ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు ఆర్.రామకృష్ణ మాట్లాడుతూ ప్రముఖ రచయిత పాటిబండ్ల ఆనందరావు రైతుకు సంబంధించిన నాటకానికి తాము సహకరిస్తామన్నారు. సభ సమయం, కళారూపాల ప్రదర్శనకు కేటాయించే సమయం తెలియజేయాలన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ కళారూపాల ద్వారా ప్రజలలో చైతన్యం పెరుగుతుందని, సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమానికి సహకరిస్తామన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌరాణిక కళాకారుల సంఘం నాయకులు మిట్నసల శాంతారావు, మిడసల మల్లికార్జునరావు, పండు క్రియేషన్స్ శేషయ్య, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ కనమాల రాఘవులు, రెడ్ స్టార్ జిల్లా నాయకులు భీమవరపు సుబ్బారావు, పిఎన్ఎం కళాకారులు జ్యోతి, సురేఖ, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్, కళాకారులు సూదనగుంట హరిబాబు పాల్గొన్నారు.

# 'బాబు' చెప్పినా..తగ్గేదేలే.!

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

**'ఉచిత ఇసుక పాలసీపై ఎవరైనా జోక్యం చేసుకుంటే పీడీ యాక్ట్ పెడతాం.. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటాం' అని సిఎం చంద్రబాబునాయుడు హెచ్చరించినా.. ఆ పార్టీ నేతలే పట్టించుకోలేదు. జిల్లాలో అధికారం అండగా టిప్పర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇసుక రవాణాలో ఆరితేరిన వారు ఎకరా రూ.45 నుంచి రూ.50 లక్షలకు భూములు కొనుగోలు చేసి.. ఇసుక తరలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టా భూముల్లో అనుమతులతో ఇసుకను తవ్వుకోవచ్చనని చెప్పినప్పటికీ అంత అవసరం జిల్లాలో ఎవరికీ రాలేదు. అధికారపార్టీ నేతల పూర్తిస్థాయి అండదండలు లభించడంతో పగలు, రాత్రి అనేది లేకుండా ఇసుక తరలిస్తున్నారు.**

ఇసుక అక్రమార్కులు ఎంతగా తెగించారంటే బాపట్ల - చీరాల జాతీయ రహదారిలో మూగ, బధిరుల పాఠశాల వెనుక ఎకరా రూ.50 లక్షలు పెట్టి భూములు కొనుగోలు చేశారు. జెసిబిలు పెట్టి టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. ఇలా తరలిస్తున్న ఇసుకకు సంబంధించి లెక్కల కోసం సిబ్బందిని నియమించారు. వారు రిజిస్టర్ పెట్టుకుని రోజులో ఏ టిప్పర్ ఎన్ని ట్రిప్పులు తిరిగింది లెక్కలు రాస్తున్నారు. ఈ లెక్కల ప్రకారం ఎవరి వాటా వారికి వెళ్లేలా చూసుకుంటున్నారు. బాపట్ల పట్టణంలో ఇటువైపు నుంచి జాతీయ రహదారి మీదుగా అటువైపు మార్కెట్ కమిటీ వైపుగా పట్టపగలు టిప్పర్ల ద్వారా ఇసుక తరలి పోతుంటే అధికారులు అవి కనిపించనట్లే ఉంటున్నారు. గతంలో వైసిపి నేతలు 30 అడుగుల వరకు ఇసుక తవ్వకాలు చేస్తే.. ప్రస్తుతం 40 నుంచి 50 అడుగుల వరకు ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. గతంలో వైసిపి నేతలు మెడికల్ కాలేజికి అని.. జాతీయ రహదారి పనుల కోసం అని చెప్పి.. ఏదో ఒక అనుమతి చూపించి ఇసుక అక్రమంగా తరలించారు. ప్రస్తుతం అధికార పార్టీ నేతల కనుసన్నల్లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాలో అలాంటి డొంక తిరుగుడు కూడా లేదు. బహిరంగంగానే ఇసుక తరలించడం గమనార్హం.

జిల్లాలోని కర్లపాలెం మండలం దిండివారిపాలెం పంచాయతీలో ఎకరా ఇసుక పొలాన్ని రూ.45 లక్షలు పెట్టి కొన్నారు. ఇక్కడ ఐదు అడుగుల్లోనే నాణ్యమైన ఇసుక లభిస్తుందని చెబుతున్నారు. అంత పెద్ద మొత్తం పెట్టి కొన్న వారు పెద్ద గొయ్యి తవ్వి ఇసుక తీస్తున్నారు. ఈ గోతుల కారణంగా సాగునీరు అక్కడ నిలవదు. పంటల సాగు కుదరదు. ఈ కారణంగా పక్కన ఉన్న పొలాల వారు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చీరాలలో కూడా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రభుత్వ భూముల్లోని ఇసుకనే అధికారం అండగా తరలిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలకు చెందినవారు ఎవరైనా ఇసుక తరలిస్తుంటే వాటిని మాత్రం అధికారులు పట్టుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బహిరంగంగా జరుగుతున్న ఇసుక దందా చూస్తున్న సామాన్యులు 'బాబు' చెప్పినా ఈ అధికార పార్టీ నేతలు వినేలా లేరని చర్చించుకుంటున్నారు.

# ప్రధాన సమస్యలపై ప్రజాప్రతినిధుల వాణి

- వెలిగొండ ప్రాజెక్ట్‌పై ప్రధాన చర్చ..
- గెస్ట్ హౌస్‌లు, కార్యాలయాలు ఆధునీకరించాలి
- చెరువుల నీటి సామర్థ్యం పెంచాలి
- ఒంగోలు డెయిరీని పునరుద్ధరించాలి
- డిఆర్‌సిలో గళమెత్తిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా సమీక్షా మండలి(డిఆర్‌సి) సమావేశంలో ప్రజాప్రతినిధులు గళమెత్తారు. ప్రకాశం జిల్లా జీవనాడి వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం నారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామిని కోరారు. దెబ్బతిన్న ప్రభుత్వ అతిథి గృహాలు, కార్యాలయాలను ఆధునీకరించాలన్నారు. చెరువుల నీటి సామర్థ్యం పెంచాలని, ఒంగోలు డెయిరీని పునరుద్ధరించాలని కోరారు. సమస్యలపై ఎంపి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వారి వాణిని వినిపించారు.

## త్వరితగతిన వెలిగొండ నిర్మాణం

వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇన్‌చార్జి మంత్రిని కోరారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే సుమారు 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రాజెక్టును సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

## గెస్ట్ హౌస్‌లు, కార్యాలయాలు ఆధునీకరించాలి

జిల్లాలో ప్రభుత్వ అతిథి గృహాలు, కార్యాలయాలు దెబ్బతిన్నాయని, వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఉందని ఏపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి దష్టికి తీసుకువచ్చారు.

## పోతురాజు కాల్వ పనులపై సమగ్ర విచారణ

పోతురాజు కాల్వ ఆధునీకరణ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు ఇన్‌చార్జి మంత్రిని కోరారు. టిడ్కో ఇళ్ల దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి.. ఇవ్వక పోగా తీసుకున్న రుణాలకు నెలనెలా బ్యాంకులకు వడ్డీ కడుతున్నారన్నారు. జిల్లాలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, ఒంగోలు నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రిమ్స్‌లో దంత వైద్యకళాశాలను మంజూరు చేయాలని కోరారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి మంత్రిని కోరారు.

## చెరువుల సామర్థ్యం పెంచాలి

పాలేరు, బింగినిపల్లి చెరువులకు సంబంధించి వాటి స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పర్యాటకాభివద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు. అందుకు అనుగుణంగా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

## ఒంగోలు డెయిరీని పునరుద్ధరించాలి

ఒంగోలు డెయిరీని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ తెలిపారు. ప్రకాశం జిల్లా జీవనాడి వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయుటకు ప్రణాళికా బద్ధంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఒంగోలు జాతి ఆవులను, ఎద్దులను వృద్ధి చేసుకోవాల్సిన అవసరం వుందని ఇన్‌చార్జి మంత్రి దష్టికి తీసుకొచ్చారు.

## భూముల రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కరించాలి

నియోజకవర్గ పరిధిలో చాలా గ్రామాల్లో భూములను దేవాదాయ భూములుగా నమోదు చేశారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. ఆ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని ఇన్‌చార్జి మంత్రి దష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గ పరిధిలో అనేక చెరువులకు పూడిక తీయాల్సిన అవసరం ఉందని మంత్రి దష్టికి తీసుకువచ్చారు.

## బాధితులకు న్యాయం చేయండి

నియోజక వర్గ పరిధిలో భూ ఆక్రమణ కేసులు నమోదయ్యాయని, వీటిపై సమగ్రంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇన్‌చార్జి మంత్రిని కోరారు. తాగునీటి సమస్య ఎక్కువగా వుందని, వెనుకబడిన ఈ ప్రాంతంలో ఈబిసి సర్టిఫికెట్ ఆర్థిక స్తోమతను దష్టిలో వుంచుకొని జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## సిసి రోడ్లు డ్రైన్లకు ప్రాధాన్యత ఇవ్వండి

నియోజకవర్గ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, సైడు కాలువల నిర్మాణంలో ప్రాధాన్యత ఇవ్వాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ ఇన్‌చార్జి మంత్రిని కోరారు. పేర్నమిట్ట వద్ద 187 ఎకరాల చెరువు ఉందని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పొదుపు సంఘాల్లో రుణాలకు సంబంధించి అనేక అవకతవకలు జరిగాయని, వీటిపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు.

## బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయండి

తాళ్ళూరుకు వెళ్ళే రహదారిపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కోరారు. సచివాలయాలు, ఆర్‌బికెల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో బిల్లులు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి మంత్రిని కోరారు. మొగలిగుంట ట్యాంక్ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## చెరువులు స్థిరీకరించాలి

నియోజకవర్గ పరిధిలో వున్న చెరువులను స్థిరీకరించాల్సిన అవసరం వుందని, తద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఇన్‌చార్జి మంత్రిని కోరారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా వుందని, త్వరగా వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తిచేసిన ఈ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు.

## జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి

జిల్లాను వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామికంగా అభివద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు తెలిపారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి మంత్రిని కోరారు.

సమావేశంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్‌పి దామోదర్, జెసి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.